

అంగన్వాడీ కేంద్రంలో ఎంపిపి తనిఖీ


పిల్లలతో మాట్లాడుతున్న సురేష్

ప్రజాశక్తి-చెన్నూరు

పట్టణంలోని ఒకటో వార్డు వార్డు అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరిసరాలు, కేంద్రాన్ని పరిశీలించారు. ఏవైనా సమస్యలున్నాయని కార్యకర్తను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సరైన సదుపాయాలు లేవని ఎంపిపి దృష్టికి తీసుకొచ్చారు. త్వరలోనే ప్రభుత్వం తరపున అన్ని సదుపాయాలు చేకూరుస్తామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కేంద్రంలో చేర్పించాలని సూచించారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు.

ఆర్థికాభివృద్ధికి బ్యాంకర్లు కృషి చేయాలి : కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్ రామరాజు

ప్రజాశక్తి-కడప

ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా సేవలందిస్తూ జిల్లా ఆర్థిక ప్రగతికి కృషి చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు బ్యాంకు అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 2023 సెప్టెంబర్ 30వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.14,924 కోట్లకు గాను రూ.9,572.86 కోట్ల రుణాలు మంజూరు చేసి 64.14 శాతం ఆర్థిక ప్రగతిని సాధించామన్నారు. పంట రుణాలకు సంబంధించి రూ.6,676 కోట్ల లక్ష్యానికి గాను.. రూ.3,824.16 కోట్ల రుణాలను అందజేసి 57.28 శాతంఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు మొత్తం రూ. 2,889 కోట్ల రుణ లక్ష్యం కాగా రూ.2,037.07 కోట్ల రుణాలను మంజూరు చేసి 70.51 శాతం ఆర్థిక ప్రగతిని సాధించిందన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రూ.9,565 కోట్ల లక్ష్యం కాగా రూ.4,056.84 కోట్ల రుణాలు అందజేసి 61.27 శాతం పురోగతి సాధించామన్నారు. ఎస్ఎంఇ సెక్టార్ కు సంబంధించి రూ.2,045 కోట్ల లక్ష్యం కాగా రూ.1,435.03 కోట్ల రుణాలు అందజేసి 70.17 శాతం ప్రగతి సాధించామన్నారు. ఇతర ప్రాధాన్యతా రంగాలకు సంబంధించి రూ.1,037 కోట్ల రుణ లక్ష్యం కాగా రూ.286.53 కోట్ల రుణాలు అందజేసి 27.36 శాతం ప్రగతి సాధించామన్నారు. ప్రాధాన్యత రంగాలకు గాను రూ.12,647 కోట్లు లక్ష్యం కాగా రూ.7,579.79 కోట్లు రుణాలు మంజూరు చేసి 59.93 శాతం ప్రగతి సాధించినట్లు తెలిపారు. ప్రాధాన్యేతర రంగాలకు అదనంగా రూ.2,277 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,993.07 కోట్ల రుణాలు అందజేసి 87.53 శాతం పురోగతి సాధించామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రుణాలు అందించడంలో సెప్టెంబర్ మాసంతానికి గాను జిల్లా పురోగమనంలో కొనసాగుతున్నందుకు బ్యాంకర్లను అభినందిస్తున్నామన్నారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక రకాలయిన సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్ధిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. గ్రామాల్లోని సచివాలయాలు, ఆర్బికేల పరిధిలో బ్యాంకింగ్ కరస్పాండెంట్ల సేవలను విస్తృతం చేసి గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో మండల బ్యాంకింగ్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెలా ఆ మండలంలో బ్యాబకార్ల ఆర్థిక పురోగతిపై సమీక్ష నిర్వహించాలని ఎల్‌డిఎంను ఆదేశించారు. బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్టాండప్ ఇండియా" పథకానికి సంబంధించి అన్ని బ్యాంకులు ఎంటర్‌ప్రెన్యూర్లకు రుణాలను అందించడంతో పాటు సంబంధిత రుణాల రికవరీని కూడా సక్రమంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ దుర్గా ప్రసాద్ డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశంకు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ కి వివరించారు. సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, మెప్మా పీడీ సురేష్ రెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి రాజీవ్ మైఖేల్, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు, డిక్కీ కో-ఆర్డినేటర్ శివశంకర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులైన జిల్లా మేనేజర్లు, ఆర్ఎంలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంత పాలన : 'ప్రవీణ్'

ప్రజాశక్తి-కడప అర్బన్

రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నారని ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. హత్య అభియోగంపై కడప సెంట్రల్ జైల్లో ఉన్న ఆయన బుధవారం జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రవీణ్ మీడియాతో మాట్లాడారు. చేయని నేరానికి వైసిపి నేతల అరాచకాలను ప్రశ్నించినందుకు నాపై 17 కేసులు నమోదు చేయించారని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవిని, తనపై ఎందుకు కేసులు పెట్టి, జైలుకు పంపుతున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రొద్దుటూరును అవినీతి, దౌర్జన్యం, మట్కా, గుట్కాలకు కేరాఫ్‌గా మార్చారన్నారు. ఎన్ని కేసులు పెట్టిన, ఎన్నిసార్లు జైలుకు పంపిన తాను భయపడే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. పొద్దుటూరు శాంతి, భద్రతల కోసం నిరంతరం పోరాటం చేస్తానని చెప్పారు. ఇరువురు ఘర్షణ పడితే, తాను కత్తి ఇచ్చి పంపాలని చేసిన నమోదు చేయించి జైలుకు పంపారన్నారు. రాచమల్లుకు నేనంటే ఎందుకు అంత భయమని, కోర్టులో వాయిదాలకు కూడా రాచమల్లు రావడం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. నన్ను వేధించడానికి రాచమల్లు చేసిన వృథా సమయం ప్రజల సమస్యలపై సమయాన్ని ఉపయోగించి ఉంటే కొన్ని సమస్యలైనా తీరేవని చెప్పారు. సిమెంట్ పరిశ్రమ నిర్మించారా, కెసి కెనాల్‌కు నీరు ఇచ్చారా, పేదలకు ఇస్తామన్న ఇంటి స్థలాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. 2024లో రాచమల్లు రాజకీయ చరిత్ర తిరగబడుతుందని, అప్పుడు ఆయన పరిస్థితి ఏమిటో తెలుస్తుందని హెచ్చరించారు. ముందుగా జైలు నుండి విడుదల అవుతున్న ప్రవీణ్ కుమార్‌రెడ్డికి ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కడప టిడిపి నేతలు జైలు గేటు వద్ద ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, టి.వి.సుధాకర్ రెడ్డి, టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి పాల్గొన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

మహాధర్నాను జయప్రదం చేయండి

27, 28న విజయవాడలో నిర్వహించే

- కరపత్రాల ఆవిష్కరణలో వామపక్ష రైతు, కార్మిక సంఘాల నాయకులు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వామపక్ష రైతు, కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 27, 28వ తేదీల్లో విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని వామపక్ష రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వామపక్ష కార్మిక రైతు సంఘాల జిల్లా కార్యదర్శులు కామనూరు శ్రీనివాసులురెడ్డి, లేవాకు నాగసుబ్బారెడ్డి, దస్తగిరిరెడ్డి, మనోహర్, రాము,సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులు, పేదలు, కార్మికులు, సామాన్య ప్రజల సమస్త ప్రయోజనాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకులలోని లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్లకు ఉదారంగా అందజేస్తూ, 9 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.12 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ పేరుతో రుణమాఫీ చేసిందని చెప్పారు. వ్యవసాయ సంక్షోభం ఫలితంగా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల రుణాలు మాఫీ చేయడానికి మోడీ ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీల రుణాలు మాఫీ చేయడం కాదని తెలిపారు. రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఓడరేవులు, ఎయిర్ పోర్టులు, విద్యుత్ సంస్థలు, రైల్వే, బొగ్గు గనులు, చివరకు ఆదివాసి, గిరిజనుల అటవీ భూములపై హక్కులను హరిస్తూ తాజాగా అటవీ చట్టానికి సవరణ పాస్ చేసిందని విమర్శించారు. ఈ చర్యలన్నీ కార్పొరేట్లకు ప్రత్యేకంగా మోడీ మానస పుత్రుడు గౌతమ్ అదానీని ప్రపంచ కుబేరులలో మొదటి స్థానానికి చేర్చేందుకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. సామాన్య ప్రజలపైన పన్నుల భారాన్ని పెంచుతూ, కార్పొరేట్లకు ఐటి, ఎక్సైజ్, కస్టమ్స్, కార్పొరేట్ టాక్స్‌ల పైన లక్షలాది కోట్ల రూపాయల రాయితీలను ఇస్తున్నదని పేర్కొన్నారు. మరోవైపు కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని తెలిపారు. ఫలితంగా బలహీన వర్గాల ప్రజల ఉపాధికి నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు లాభాలు పెంచి ప్రజల సంపదలు లూటీ చేస్తున్న కార్పొరేట్లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వామపక్ష కార్మిక, రైతు సంఘాల నాయకులు మద్దిలేటి, సుబ్రహ్మణ్యం, రవికుమార్, ఆర్.లక్ష్మీదేవి, బి.లక్ష్మీదేవి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, పాల్గొన్నారు.

డిజిటల్ నైపుణ్యతపై అవగాహన అవసరం

- వైవీయూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రఘునాథరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్

డిజిటల్ ప్రపంచంలో సాంకేతికతపై అవగాహన, నైపుణ్యతను పెంచుకోవడం తక్షణ కర్తవ్యమని యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయ కెరీర్ గైడెన్స్ సెల్ సభ్యులు డాక్టర్ వేపరాల లాజర్, మైనారిటీ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.రియాజున్నీసా, ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.సునీత, డాక్టర్ కె.లలిత సంయుక్త ఆధ్వర్యంలో "ప్రస్తుత కాలంలో డిజిటల్ అక్షరాస్యత ప్రాముఖ్యత" యువతలో ఆరోగ్య ప్రమాద ప్రవర్తనగా హెచ్ఐవి ఎయిడ్స్" అనే అంశంపై నిపుణులతో ఉపన్యాస కార్యక్రమం వైవీయూలో నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ ఎస్.రఘునాథరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల నుంచి మహానగరాల వరకు వ్యాపారకలాపాలు ఆన్‌లైన్ ప్రపంచంలోనే డిజిటల్ అక్షరాస్యతలో భారతదేశ, ఉండడం గర్వించదగ్గ పరిణా మమని పేర్కొన్నారు. విద్యా రంగంలో డిజిటల్ విధానం అమలవుతోందని ప్రతి ఒక్కరూ గుర్తు చేస్తూ భవిష్యత్తులో రాణించాలంటే డిజిటల్ లిటరసీ అవసరమని పేర్కొన్నారు."ప్రస్తుత కాలంలో డిజిటల్ అక్షరాస్యత ప్రాముఖ్యత" అనే అంశంపై రిసోర్స్ పర్సన్‌గా హాజరైన కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ, హక్దర్శక్-నాస్కామ్ ఫౌండేషన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ కరోనా మహమ్మారి ప్రజల్ని ఇంటికే పరిమితం చేసిన ప్రత్యామ్నాయంగా డిజిటలైజేషన్ అలవాటు పడ్డామని తెలిపారు. ఈ విధానం వల్ల వనగూరే ప్రయోజనాలను ఉదాహరణలతో వివరించారు. ఆధునిక సాంకేతికతను, డిజిటల్ విధానాన్ని అందిపుచ్చుకోకపోతే పోతామన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే ఉచిత బీమా పథకాల ప్రయోజనాల గురించి అవగాహన కల్పిస్తూ అందులో నమోదు కావాలని విద్యార్థులకు సూచించారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ షేక్. ఇంతియాజ్ అహ్మద్ " యువతలో ఆరోగ్య ప్రమాద ప్రవర్తనగా హెచ్ఐవి ఎయిడ్స్" అనే అంశంపై మాట్లాడారు. హెచ్ఐవి పుట్టుక, వ్యాధి వ్యాప్తి, యువత విలువల జీవన విధానం గురించి అవగాహన కల్పించారు. బీమా నమోదుకు ప్రత్యేక కార్యచరణ కేంద్ర ప్రభుత్వం అందించే ఉచిత బీమా నమోదుకు విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని విశ్వవిద్యాలయ విసి ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ, హక్దర్శక్-నాస్కామ్ ఫౌండేషన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. నాగేశ్వర్ రావు, షేక్ ఇంతియాజ్ అహ్మద్ విశ్వవిద్యాలయ విసి మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా విద్యార్థులకు బీమా నమోదు విషయంపై చర్చించారు. త్వరలోనే విద్యార్థుల కోసం డ్రైవ్ ద్వారా బీమా నమోదు కార్యక్రమం చేపడతామన్నారు. ఆయా సంస్థల ప్రతినిధులను వీసీ ఆచార్య సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య అభినందించారు.


హజ్‌హౌస్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సలావుద్దీన్

హజ్‌హౌస్ అభివృద్ధి పట్టని ప్రభుత్వం : సలావుద్దీన్


ప్రజాశక్తి కడప అర్బన్

హజ్‌హౌస్ అభివృద్ధి పనులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అభివృద్ధి చేస్తామని రెండు నెలలవుతున్నా పనులు ప్రారంభం కాలేదని ముస్లిం ఐక్య వేదిక గౌరవాధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం హజ్ హౌస్‌ను పరిశీలించిన ఆయన మాట్లాడుతు నూతన కళ సంతరించు కోనున్న కడప హజ్ హౌజ్ అని రూ.10 కోట్లతో అసంపూర్తి పనులు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం సంకల్పించినట్లు రెండు నెలల ముందు ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పనులను ఐదు ప్యాకేజీలలో పూర్తి చేయ డానికి హజ్ కమిటీ చైర్మన్, సభ్యులు ఆమోదించారని తెలిపారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకుని హజ్‌హౌస్ కొత్త హంగులు సంతరించుకోనుందని, అవసరమైన మరికొన్ని పనులకు అనుమతి తీసుకుని మరిన్ని వసతులు కల్పించడానికి కృషి చేస్తామని చెప్పారన్నారు. ఇంతవరకు నిధులేమైన కేటాయించారా? కేటాయించి ఉంటే మొదటి దశలో చేసే పనులు ప్రారంభించి చూపాలన్నారు. లేదా ఎప్పుడు ప్రారంభించేది ప్రజలకు తెలపాలన్నారు.

టిడిపి అధికారంలోకి రావడం ఖాయం

ప్రజాశక్తి-కడప అర్బన్

తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం 46వ డివిజన్లో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకో పాలనలో అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. అవినీతి, కబ్జాలు, భూ దందాలు పెరిగిపోయాయని తెలిపారు. ప్రజలు తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోనికి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. టిడిపి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, న్యాయవాది లింగాల శివశంకర్ రెడ్డి, నాయకులు, మేకల వెంకటేష్ యాదవ్, మురళీమోహన్ రెడ్డి, రెడ్డప్ప, సుబ్రహ్మణ్యం అంజి కోట శీను భద్రయ్య జనసేన నాయకులు గౌస్, సలీం, జయరామిరెడ్డి, ఇలియాస్, ఎల్లయ్య, మామిళ్ళ శివ, రెహమాన్, రవి శంకర్ యాదవ్, శేషయ్య, నాయుడు, ఇమ్రాన్, మీనాక్షి,, స్వర్ణలత, నిర్మల, విజయలక్ష్మి, మల్లేశ్వరి, నాగేశ్వరి, అమరావతి పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ఉక్కాయపల్లి డంపింగ్ యార్డ్‌ను మార్చాలి

ప్రజాశక్తి-కడప అర్బన్ : ప్రజల ఆరోగ్యాలకు హానికరంగా ఉన్న ఉక్కయిపల్లి డంపింగ్ యార్డ్‌ను మార్చాలని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం. ఓబు లేసు డిమాండ్ చేశారు. బుధవారం ఉక్కాయపల్లి 2వ డివిజన్ సచివా లయంలో డివైఎఫ్ఐ నాయకులు యూసఫ్‌తో కలిసి ఇన్‌ఛార్జి వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీ శివ శంకర్‌ను కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న ఉక్కాయపల్లి డంపింగ్ యాడ్‌ను అభివృద్ధి పేరుతో పార్కును ఏర్పాటు చేశారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. పక్కనే మళ్లీ డంపింగ్ యార్డ్‌ను పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఉక్కాయ పల్లి, కొండాయపల్లి, శంక రాపురం, మాసాపేట ప్రాంతాల ప్రజలు పార్కు వస్తే ముక్కు మూసు కుని చివరివరకు వాకింగ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. చిన్నపిల్లలు పార్కు రావాలంటేనే భయపడే పరిస్థితి ఉందన్నారు. ప్రజలు విష జ్వరాలతో అల్లాడుతున్న నేపథ్యంలో మరోవైపు డంపింగ్ యార్డ్ లోని దుర్వాసన చుట్టుప్రక్కలు ఉన్న ఇళ్లకు ఆయా ప్రాంతాల ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు. తక్షణమే కమిషనర్ స్పందించి డంపింగ్ యార్డ్‌లో ప్రజలకు ఆటంకం లేని ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

నేడు మంత్రి సురేష్ కడపకు రాక

ప్రజాశక్తి-కడప : జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ గురువారం కడపకు రానున్నట్లు అధికారులు తెలిపారు. పట్టణంలో సామాజిక సాధికార యాత్రలో పాల్గొంటారు.

వృద్ధాశ్రమానికి వస్తువులు వితరణ

ప్రజాశక్తి-కడప



వస్తువులు అందజేస్తున్న మురళీమోహన్

కెనరా బ్యాంకు 118వ వ్యవస్థాపక దినం పురస్కరించుకొని కార్పొరేట్ సామాజిక బాధ్యతా కార్యక్రమంలో భాగంగా బుధవారం కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ కె.మురళీమోహన్ చేతుల మీదుగా ఆల్షిఫా మానసిక, వృద్ధుల ఆశ్రమానికి వాటర్ ప్యూరిఫైయర్, మిక్సీ గ్రైండర్, సీలింగ్ ఫ్యాన్ లను అందజేశారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ ఎ.వి.రాజశేఖర్, మేనేజర్ ఎం.ఓబులేసు, పవన్ కుమార్ పాల్గొన్నారు.

యాప్‌లపై సిడిపిఒలు, సూపర్‌వైజర్లకు శిక్షణ

ప్రజాశక్తి-కడప

నాడు-నేడు కింద మంజూరైన అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి యాప్‌ల గురించి బుధవారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి శ్రీలక్ష్మి సిడిపిఒలు సూపర్వైజర్లకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శాఖ పరమైన సమీక్ష, బాల్య వివాహాలు, పోక్సో కేసుల గురించి సమీక్ష నిర్వహించారు. అవగాహన శిక్షణ కార్యక్రమం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాలోని సిడిపిఒలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వికాస్ హరికృష్ణ

టిడిపి మేనిఫెస్టోతో వైసిపిలో వణుకు : 'వికాస్'

ప్రజాశక్తి-కడప

తెలుగుదేశం పార్టీ తలపెట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీతో వస్తున్న ప్రజాధరణ చూసి వైసిపి ప్రభుత్వం బెంబేలెత్తిపోతుందని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి అన్నారు బుధవారం నగరంలోని ఐటిఐ సర్కిల్లోని తన సొంత పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో సూపర్-6ను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవడంతో ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతుండడంతో వైసిపి నాయకుల్లో వణుకు, భయం మొదలైందని పేర్కొన్నారు. వైసిపి రాష్ట్ర నాయకులే ప్రెస్ మీట్‌లు పెట్టి తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను విమర్శించడం, ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి తీరుతారని తెలిపారు. 2024లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. విలేకరుల సమావేశంలో 22వ డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాసులు, రమణ పాల్గొన్నారు.

ఆయుధాల వినియోగంపై శిక్షణ

ప్రజాశక్తి-కడప

అత్యవసర సమయాలలో ఆయుధాలను వినియోగించడం వాటి విడిభాగాలను జోడించడం, విడదీయడం వంటి అంశాలపై క్యాడెట్లు అవగాహన కలిగి ఉండాలని ఎన్‌సిసి 30 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రాజ్ కుమార్ తాప అన్నారు. కడప నగరంలోని తెలుగు గంగ కాలనీ 12వ కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపులో భాగంగా కడప నగరంలోని ఎన్‌సిసి క్యాడెట్లకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. క్యాంపు డిప్యూటీ కమాండెంట్ లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య మాట్లాడుతూ ఎన్‌సిసి క్యాడెట్లకు ఎస్ఎల్ఆర్ రైఫిల్ యొక్క విడిభాగాలను జోడించడం, విడదీయడం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు లెఫ్టినెంట్ మహేష్, రాజు పరేడ్ శిక్షకులు సుబేదార్ అశోక్, బిస్నోయ్, సి.ఎల్.రెడ్డి, జగదీష్, కొండా రెడ్డి, ఆఫీసు సిబ్బంది సూపరింటెంట్ సరస్వతి, డేవిడ్, ఉమ, ప్రియ, రాజగోపాల్ రెడ్డి, శివ ప్రసాద్ పాల్గొన్నారు.


ఎన్‌సిసి క్యాడెట్లకు రైఫిల్ విడిభాగాలపై శిక్షణ ఇస్తున్న అధికారులు

యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి

- ఆత్మ పీడీ ఎన్.విజయలక్ష్మి

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

గ్రామీణ యువత, మహిళలు, ఎలాంటి జీవనోపాధిలేని వారు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలలో వృత్తి నైపుణ్యత పెంచుకొని ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని ఆత్మ పీడీ డాక్టర్ ఎన్.విజయలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక ఏరువాక కేంద్రంలో చిరుధాన్యాల విలువ జోడింపుపై నైపుణ్య శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్, గుంటూరు వారి సహకారంతో ఏరువాక కేంద్రం ద్వారా వారం రోజుల పాటు చిరుధాన్యాల విలువ జోడింపుపై నైపుణ్య శిక్షణ నిర్వహించారని పేర్కొన్నారు. ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ టి.మురళీకృష్ణ, మాట్లాడుతూ చిరుధాన్య పంటలైన రాగి, సజ్జ, జొన్న, కొర్ర, ఆరిక, సామ, ఊద, జొన్న, అండు కొర్ర పంటలు ఇతర పంటలతో పోలిస్తే తక్కువ సాగు నీరు, తక్కువ ఖర్చు, పరిమిత యాజమాన్య పద్ధతులతోనే సాగు చేసుకోవచ్చని పేర్కొన్నారు. చిన్న, సన్న కారు రైతులు చిరు ధాన్య పంటలు సాగు చేసుకొని అధిక ఆదాయం పొందవచ్చన్నారు. అధిక పోషక విలువలున్న చిరు ధాన్య ఉత్పత్తులకు ఇటీవలి కాలంలో మంచి డిమాండ్ ఉందని, రైతులు పండించిన చిరు ధాన్యాలకు విలువ జోడించిన ఉత్పత్తుల ద్వారా కుటీర పరిశ్రమలు కూడా స్థాపించి రైతులే అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాస ఆచారి మాట్లాడుతూ చిరుధాన్యాలు అధిక పోషక విలువలు కలిగి, గ్లుటేన్ రహితమై, తేలికగా జీర?మయ్యే స్వభావం కలిగి ఉంటాయన్నారు. చిరుధాన్యాల వినియోగం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని తెలిపారు. ఇలాంటి ఉత్పత్తులు తయారు చేసి రైతులు, మహిళలు, యువత మంచి ఉపాధి పొందవచ్చన్నారు. ఆత్మ డీపీడీ డి.పద్మలత మాట్లాడుతూ ఊటుకూరు ఏరువాక కేంద్రం వారు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి రైతులను ప్రోత్సాహపరచాలన్నారు. సస్యరక్షణ శాస్త్రవేత్త శిల్పకళ మాట్లాడుతూ విలువ జోడించిన చిరుధాన్యపు ఉత్పత్తులకు ప్రస్తుత కాలంలో మంచి డిమాండు ఉన్న శిక్షణ కార్యక్రమన్నారు. ఏరువాక కేంద్రం విస్తరణ శాస్త్రవేత్త రామలక్ష్మి మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో చిరుధాన్యాల సాగు పద్ధతులు, ప్రస్తుత తరం తినడానికి ఇష్టపడే రీతిలో ఆరోగ్యకరంగా ఉండే చిరుధాన్యపు ఉత్పత్తుల తయారీ (మిల్లెట్ బిస్కెట్లు, మిల్లెట్ కేకులు మరియు మిల్లెట్ చాక్లెట్లు) వాటిక తయారీకి అవసరమయ్యే యంత్ర పరికరాలు, చిరుధాన్యపు ఉత్పత్తులకు డిమాండు కల్పించే చిట్కాలు, మార్కెటింగ్ నైపుణ్యాల గురించిన అన్ని అంశాలు వివరిస్తామని పేర్కొన్నారు. ఇంతకుముందే స్థాపించిన చిరుధాన్య ఉత్పత్తుల యూనిట్లకు కూడా విజ్ఞాన యాత్రకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో రైతులు సుదర్శన్, నాగజ్యోతి, చిరుధాన్యాల సాగు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, వాటి లాభాల గురించి వారి అనుభవాలను తెలియజేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

పౌష్టికాహారంతో క్షయ నయం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పౌష్టికాహారం తీసుకోవడం వల్ల టిబి (క్షయ) వ్యాధి నయమవుతుందని జమ్మలమడుగు ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్ పాషా తెలిపారు. పవర్‌గ్రిడ్ వారి సహకారంతో బుధవారం ఏరియా ఆస్పత్రిలో 22 మంది టిబి రోగులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే టిబిని గుర్తించి చికిత్స పొందాలన్నారు. అలా గుర్తించిన వారు పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధిని నిర్మూలించవచ్చని తెలిపారు. బసినేని కౌన్సిలర్ ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి క్షయ వ్యాధిగ్రస్తుడు హెచ్‌ఐవి పరీక్ష చేయించుకోవాలన్నారు. డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి లక్ష జనాభాకు 217 టిబి కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. 2025 నాటికి క్షయ వ్యాధిని నిర్మూలించాలని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ టిబి ముక్తభారత్ అభియాన్‌లో భాగంగా పవర్ గ్రిడ్ వారి సహకారంతో పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ మునిస్వామి, ఎస్టిఎస్ రవికుమార్, టిబిహెచ్‌వి సునీల్, ల్యాబ్ టెక్నీషియన్ నందకిషోర్‌రెడ్డి, రామచంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.



పౌష్టికాహార కిట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ రఫిక్ పాషా

జనసేన సభ్యత్వ కిట్లు కుటుంబానికి రక్షణ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జనసేన పార్టీ సభ్యత్వం కిట్ కార్యకర్తల కుటుంబాలకు రక్షణ లాంటిదని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శులు అల్లం సూర్యనారాయణ, నల్లశెట్టి నాగార్జున తెలిపారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ కార్యకర్తల సంక్షేమం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. రూ.500తో సభ్యత్వం తీసుకుంటే అధినేత మరో ఐదు వందలు వెచ్చించి ఆ వ్యక్తిపై బీమా చేయిస్తారన్నారు. రాబోయే కాలంలో సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ పరిధిలోని అభిమానులకు అవగాహన కల్పిస్తామన్నారు. సభ్యత్వం పొందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో భువన, మహేష్, వెంకటరత్నం, జింక ప్రసాద్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మెగా డిఎస్‌సి ప్రకటించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో బుధవారం ఆయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు బీఈడీ, డిటిటి పూర్తి చేసి కోచింగ్ సెంటర్లలో ఏళ్ల తరబడి గడుపుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తుందని ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే డిఎస్‌సి నోటిఫికేషన్‌పై ప్రకటన విడుదల చేయకపోతే నిరుద్యోగ యువకులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో డివైఎఫ్ఐ జమ్మలమడుగు పట్టణ అధ్యక్షుడు ఎల్లయ్య, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సమస్యలను అధికారులు పట్టించుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలో ఉన్న ప్రజా సమస్యలను అధికారులు పట్టించుకోవాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా డిమాండ్ చేశారు. బుధవారం ఆయా ప్రాంతాల్లో అండర్ డ్రయినేజీ కోసం పగులగొట్టి వదిలేసిన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రహంతుల్లా మాట్లాడుతూ రోడ్లు పగులగొట్టి వదిలి వేయడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వీధిలైట్లు కూడా ఆయా ప్రాంతాల్లో వెలగడం లేదన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

నేటి నుంచి శ్రీగౌరీదేవి కార్తీక మహోత్సవాలు

వేంపల్లె : పట్టణంలోని సంఘం వీధిలో ఉన్న శ్రీగౌరిదేవి ఆలయంలో గురువారం నుంచి కార్తీకమాసం మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కులాయప్ప, కటిక చంద్రశేఖర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలు ఈనెల 27వతేదీ వరకు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపొందించాలి : ఆర్‌డిఒ



మాట్లాడుతున్న ఆర్‌డిఒ జి.శ్రీనివాసులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

2024 జనవరి 5వ తేదీ నాటికి తప్పుల్లేని ఓటరు జాబితాను తయారు చేయడమే లక్ష్యమని జమ్మలమడుగు ఆర్‌డిఒ జి.శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో బుధవారం ఉదయం నియోజకవర్గంలోని కొండాపురం, ముద్దనూరు, ఎర్రగుంట్ల.. మధ్యాహ్నం జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాల్లోని బిఎల్‌ఒలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు ఉండరాదని బిఎల్‌ఒలకు సూచించారు. జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఓటరు జాబితాలో ఓటు ఉండి డోర్ నెంబర్, ఫోటో, వయసు, బంధుత్వం వద్ద కానీ ఏవైనా తప్పులుంటే సరిచేసుకోవచ్చన్నారు. నియోజకవర్గంలో 11 వేల తప్పుడు ఓట్లను గుర్తించామన్నారు. ఇందులో రెండు చోట్ల పేర్లు నమోదు అయినవి, చనిపోయిన వారివి ఉన్నాయన్నారు. వీటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి మంచి జాబితాను తయారు చేయడంలో బిఎల్‌ఒలు కీలక పాత్ర పోషించాలన్నారు. ఆయా గ్రామాలలోని రాజకీయ ప్రతినిధులను వెంటబెట్టుకొని సమస్యగా ఉన్న ఓటర్లను సున్నితంగా పరిష్కరించాలన్నారు. వాలంటీర్లను ఓటు నమోదు కార్యక్రమంలో, పిఎస్ కేంద్రాల వద్దకు తీసుకొని వెళ్లరాదన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల తహశీల్దార్లు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ షఫీ, ఎలక్షన్ సీనియర్ అధికారులు వివేకానందరెడ్డి, ఆయా మండలాల బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే పులివెందుల అభివృద్ధి

ప్రజాశక్తి - వేంపల్లె



కాంగ్రెస్ సమన్వయ కమిటీ సమావేశంలో తులసిరెడ్డి

కాంగ్రెస్ పార్టీ పాలనలోనే పులివెందుల అభివృద్ధి జరిగిందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సమావేశాన్ని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా తులసిరెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్‌కు కంచుకోట అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో 90 శాతం అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పాలనలో జరిగాయన్నారు. జగన్ పాలనలో నియోజకవర్గంలో శాంతిభద్రతలు కరువయ్యాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో పులివెందులలో కాంగ్రెస్ విజయ కేతనాన్ని ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి అయిదేళ్లవుతున్నా దర్యాప్తు పూర్తి కాలేదన్నారు. కార్యక్రమంలో పులి వెందుల ఇన్‌ఛార్జి శ్రీనివాసులురెడ్డి, ఎఐసిసి సభ్యుడు ధృవకుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, రామాంజనేయులు రెడ్డి, రమేష్, తిరుపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, వేమయ్య, మహేంద్ర, శ్రీకాంత్, మధుసూదన్‌రెడ్డి, ఆరీఫుల్లా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కరువు మండలాలుగా ప్రకటించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాలను వెంటనే కరువు మండలాలుగా ప్రకటించాలని రాజుపాలెం మాజీ జడ్‌పిటిసి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 90 ఏళ్లలో ఎన్నడు లేని విధంగా నేడు కరువు ఏర్పడిందన్నారు. వైసిపి చెబుతున్నట్లు కరువు రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో ఎమ్మెల్యే రాచమల్లు హామీ ఇవ్వాలన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన నీరు-చెట్టు పనుల బిల్లును ఇప్పటికి వైసిపి ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ప్రధాన కాలువలలో పూడికలు తీశారే తప్ప ఉప కాలువలల్లో తీయ లేదన్నారు. దీనివల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. నాడు టిడిపి ప్రభుత్వ హయాంలో 15 చెక్ డ్యాములు కట్టగా వందల ఎకరాల భూమి సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇక్రాప్ చేయాలంటే యాప్ సరిగా పనిచేయడం లేదని, దీనివల్ల పంటల బీమా కోల్పోతున్నట్లు ఓ రైతుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నానన్నారు. మాజీ సర్పంచ్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, వెలవలి సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, నక్కలదిన్నె రమణారెడ్డి, సుధాకర్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ జడ్‌పిటిసి మహేశ్వర్‌రెడ్డి

రాయలసీమ రైతుల కష్టాలు తీర్చండి

- రాష్ట్రపతికి ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి వినతి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

బాగా వెనుకబడిన రాయలసీమ ప్రాంత రైతుల కష్టాలు తీర్చాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి వినతి పత్రమిచ్చారు. పుట్టపర్తి సత్యసాయిబాబా జయంతి సందర్భంగా బుధవారం విచ్చేసిన రాష్ట్రపతిని కలిసి రాయలసీమ సమస్యలపై ఆయన వినతిపత్రం అందించారు. నిరంతరం కరువు కాటకాలతో ఈ ప్రాంత ప్రజలు జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజానీకం ఎదు ర్కొంటున్న సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల బాగోగుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగు దిశా నిర్దేశం చేయాలని ఆయన కోరారు. 20ఏళ్ల క్రితం నమోదైన అత్యల్ప వర్షపాతం ఈ ఏడాది ఎదురైందని, ఖరీఫ్, రబీ సీజన్‌లో భూములు బీళ్లుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమను కరువు ప్రాంతంగా ప్రకటింపజేసి, రైతులను ఆదుకోవడానికి నిధులను మంజూరు చేయాలని కోరారు.

ప్రతి నిర్మాణానికి అనుమతులు తప్పనిసరి

చాపాడు : గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టే ప్రతి నిర్మాణానికి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అనుమతి తప్పనిసరి అని జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ కృష్ణసింగ్ తెలిపారు. చాపాడు సచివాలయంలో బుధవారం ఆయన సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణసింగ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో 300 చదరపు మీటర్ల వరకు నిర్మించే నిర్మాణాలకు పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అంతకుపైగా విస్తీర్ణంలో చేపట్టే నిర్మాణాలకు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. చాపాడులో అనధికారిక లేఅవుట్లు, నిర్మాణాలు అధికంగా చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

నేటి నుంచి బ్రహ్మంగారి జయంతి ఉత్సవాలు

బ్రహ్మంగారిమఠం : శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి జయంతి మహోత్సవాలు గురువారం నుంచి శనివారం వరకు మఠం పిట్ పర్సన్ శంకర్‌బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్యఆచారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఆయా రోజుల్లో పలు కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

చాపాడు : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి తెలిపారు. మండలంలోని పల్లవోలు గ్రామంలో బుధవారం ఎపికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి అందుతున్న సేవలను వివరించాలన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపిపి టి.లక్ష్మమయ్య, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఉప ఎంపిపి సుందరమ్మ, సర్పంచ్ నగిర్తి ప్రసాద్, వైసిపి నాయకుడు రమణయ్య పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

తండ్రి గుండెపోటుతో మృతి చెందాడు. తల్లిరెక్కల కష్టంతోనే సంసారాన్ని నెట్టుకొస్తోంది. అయితే వారి బిడ్డ వాత్సల్యశ్రీకి డాక్టర్ అవ్వాలనే కోరిక బలంగా ఉంది. తనకు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి సహకరిస్తారనే విషయం తెలుసుకుని విద్యార్థి ఆయనను ఆశ్రయించింది. పేదింటి బిడ్డ ఉన్నత చదువులకు ఆర్థికసాయం చేసేందుకు ఎమ్మెల్యే అంగీకరించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి తలరాతను మార్చేది చదువు ఒక్కటే అన్నారు. ఇది గ్రహించే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమ ఫలితాలు మరో నాలుగైదు ఏళ్లకు కనిపిస్తాయని తెలిపారు. వాత్సల్యశ్రీ అనే విద్యార్థినికి అవసరమైన మెడికల్ కోచింగ్ ఇప్పించామని, అన్ని అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణురాలై రష్యా దేశంలోని క్రిజిస్తాన్ పట్టణంలోని ప్రపంచస్థాయి ఏసియన్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లో వైద్య విద్య సీటు సాధించిందన్నారు. ఆరేళ్లపాటు చదువు కొనసాగించాల్సి ఉందన్నారు. అందుకు అవసరమయ్యే ఖర్చులు తానే భరిస్తానన్నారు. రూ.40లక్షల నుండి రూ.60లక్షలు ఖర్చు అవుతుందన్నారు. ఈ అమ్మాయికి కరాటేలో ప్రావీణ్యం ఉందన్నారు. అనంతరం వాత్సల్యశ్రీ మాట్లాడుతూ పేదరికంతో తాను డాక్టర్ కాలేనేమోనని బాధపడేదాన్నని, వెలుగురేఖగా ఎమ్మెల్యే దారి చూపించారని ఆయనకు సర్వదా కృతజ్ఞురాలై ఉంటానన్నారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి, వాత్సల్యశ్రీ తల్లి పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు వేయించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

గొర్రెలు, మేకల్లో పారుడు రోగానికి నట్టల నివారణకు టీకాలు వేయించాలని పశు సంవర్ధక శాఖ జమ్మలమడుగు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు పాడి రైతులకు సూచించారు. స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం బొందలకుంట గ్రామంలో మండల పశు వైద్యాధికారి వాసా శ్రీనివాస ఆధ్వర్యంలో నిర్వహించిన పశువిజ్ఞాన బడి కార్యక్రమంలో డిడి మాట్లాడుతూ జీవాలకు పిపిఆర్ టీకాలు వేయించాలని సూచించారు. 4 నెలల నుండి 8 నెలలున్న పెయ్యి దూడలకు బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకాలు కచ్చితంగా వేయించాలన్నారు. పశు కార్డులను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. అనంతరం పాడి రైతులకు పశు ఆరోగ్య కార్డులను అందజేశారు. డాక్టర్ హిమబిందు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి రైతు సమస్యలు

ప్రజాశక్తి - ఖాజీపేట

వర్షాభావంతో సాగు చేసిన పంటలు ఎండిపోతుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని అగ్రహారం సహకార సంఘం అధ్యక్షుడు పివి రాఘవరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీ మోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని సుంకేసుల, తదితర గ్రామాల్లో తెగుళ్ల, ఎండి పోయిన పొలాలను బుధవారం వారు పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - సింహాద్రిపురం

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు శ్రీ వివేకానంద స్కూల్ విద్యార్థి ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఖాదర్‌వలి తెలిపారు. స్థానిక పాఠశాలలో బుధవారం విద్యార్థి కె.పర్జానాను ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కర్నూలులో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి రగ్బీ అండర్-14 విభాగంలో రాణించి జాతీయస్థాయికి ఎంపికైందన్నారు. డిసెంబర్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో భువనేశ్వర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కె.ఫర్జానాను కరస్పాండెంట్ కె.ఖాదర్‌వలి, డైరెక్టర్ కె.ఎం.జాఫర్, ఫిజికల్ డైరెక్టర్ త్రిలోక్‌నాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఖాజీపేట పోలీస్‌స్టేషన్ స్థాయి పెంపు

ఖాజీపేట : ఖాజీపేట పోలీస్‌స్టేషన్ కార్యాలయాన్ని అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఎస్ఐ స్థాయి అధికారి మాత్రమే ఉండేవారు. ఇకపై సిఐ స్థాయి నియామకం జరగనుంది. ప్రజలకు శాంతి భద్రతల సేవలు సులువు కానున్నాయి. సిఐ నియామకం త్వరలోనే జరగనుంది. పోలీస్‌స్టేషన్ అప్‌గ్రేడ్ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

పులివెందుల రూరల్ : శ్రీమిట్ట మల్లేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వైసిపి నాయకులు కడియాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దాదాపు 600 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని పురపాలక ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి, లింగాల మండల ఇన్‌ఛార్జి వైయస్ అభిషేక్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ఎపి పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, మాజీ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ వెంకటసుబ్బయ్య, మహిధర్, యోహన్ పాల్గొన్నారు.



అన్నం వడ్డిస్తున్న మనోహర్‌రెడ్డి, అభిషేక్ రెడ్డి

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను డిసెంబర్ 20 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ విజయ్‌రామరాజు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ వైయస్సార్ మెడికల్ కాలేజీ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పనులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి ప్రారంభించే పనులను అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి డిసెంబర్ 23,24,25 తేదీల్లో కడప జిల్లాతోపాటు పులివెందుల నియోజకవర్గంలో పర్యటిస్తారని తెలిపారు. సిఎం అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారని వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో పాడా ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్‌రెడ్డి, ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి జి.విజయ్‌భాస్కర్, పిఆర్ ఇఇ ఓబుల్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఇఇ సిద్ధారెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

దువ్వూరుకు రాములోరి అక్షింతలు

ప్రజాశక్తి - దువ్వూరు

మండల కేంద్రమైన స్థానిక శ్రీసీతారామ దేవస్థానం ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన రాములవారి అక్షింతలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం, బాజాభజంత్రీలు మేళతాళాల మధ్య ఊరేంపుగా స్థానికంగా ఉన్న రాముల దేవాలయానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ అక్షింతలను ప్రతి గ్రామానికి చేర్చి స్వామి వారి కృపకటాక్షం పొందాలని కోరుకుంటున్నామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గ్రామోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దువ్వూరు గ్రామపెద్దలు, పిల్లలు, మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

రాజశ్రీ గౌ॥ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, కడప

I.A.No.603/2022
in O.S.No.107/2022

పి.చంద్రశేఖర్‌రెడ్డి. ...Petitioner
Vs
కె.ఈశ్వర్‌రెడ్డి. ...Respondent

NOTICE

పై దావా నందు వాది మీ పైన I.A.No.603/22 నందు వివేకానందనగర్‌లో గల డోర్‌నెం.4/437 గల ఇంటికి ATTACHMENT BEFORE JUDGEMENT కు వేసి ఉన్నారు. సదరు పిటిషన్‌పై 28.11.2023వ తేదీన రాజశ్రీ కోర్టు నందు వాయిదా వున్నది. కావున హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న తెలుపవలెను. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడును.

//By the Order of the Court//
S.CHANDRA SEKHAR RAO
M.A., B.L., M.B.A.,
Advocate,
KADAPA. Cell: 9391385696.

రాజశ్రీ గౌ॥ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, కడప

O.S.No.107/2022

పి.చంద్రశేఖర్‌రెడ్డి. ...వాది
Vs
కూన ఈశ్వర్‌రెడ్డి. ...ప్రతివాది

నోటీసు

పైన తెలిపిన వాది నీ పైన బాండు బాపత్తుకు గాను పై కోర్టు నందు డబ్బు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా 28.11.2023వ తేదీన వాయిదా వున్నది. కావున రాజశ్రీ పై కోర్టు నందు హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న తెలుపవలెను. లేని యడల పరోక్షముగ తీర్మానించబడును.

//By the Order of the Hon'ble Court//
S.CHANDRA SEKHAR RAO
M.A., B.L., M.B.A.,
Advocate,
KADAPA. Cell: 9391385696.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

O.S.No. 257 /2021

Dr. Yeddula Venkata Rama Muni Reddy S/o. Chinna Venkata Subba Reddy. aged about:80 years, Hindu, Doctor, Resident of bearing D. No 3/925. YMR Colony, Proddatur town and Municipality. Kadapa District. Aadhar No.6593 3186 2049)
Undela Raja Gopal Reddy S/o.Obula Reddy, aged about:63 ears. Hindu. Business, Resident of bearing D.No.2/855-22, Y.S. Nagar, Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6297 4454 6294).
Katasani Madhava Reddy S/o. Pedda Subba Reddy, aged about 59 years, Hindu, Business, Resident of bearing D.No 4/944, Venateswarla peta Street. Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6086 1106 9678).
Palla Nagamaiah S/o. Nagabhusanam, aged about 66 years, Hindu, Business. Resident of bearing D.No.11/86, Lakshmi Nagar Colony, Mydukur Road, Proddatur town and Mandal, Kadapa District. (Aadhar No.4560 7028 4912).
...Plaintiffs
Vs
Gangireddy Mohesh Reddy and 7 others.
...Defendants
5. Narala Siva Rami Reddy s/o. Rosi Reddy, aged about 47 years, Hindu, Business, resident of bearing D.No. 3/1121, Flot No. 407 Sai Ram Paradise Y.M.R. Colony Proddatur town and Mandal Kadapa Dist. ...5వ ప్రతివాది

ఈ నెంబర్ దావాలోని వాదులు ప్లయింటు షెడ్యూలు దాఖలా 1, 2 ఐటంలపై డిక్లరేషన్ ఆఫ్ టైటిల్ మరియు స్వాధీనం కోరి అలాగే 3వ షెడ్యూలు పై మాండిటరీ ఇంజక్షన్ కోరి మరియు 18-04-2018, 27-07-2016 మరియు 19 -06 2020 null అండ్ void చేయవలెయునని రాజశ్రీ కోర్టు నందు దాఖలు చేసియున్నారు. అయితే 5వ ప్రతివాది అయిన నీవు 08 /12 /2023 వ తేదీన పగలు 10-30 గంటలకు పై కోర్టు యెదుట హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలెయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

C.SYAMA SUNDARA REDDY
V.NANDA KISHORE REDDY
Advocates,
PRODDATUR

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

I.A.No. 356/2021

Dr. Yeddula Venkata Rama Muni Reddy S/o. Chinna Venkata Subba Reddy. aged about:80 years, Hindu, Doctor, Resident of bearing D. No 3/925. YMR Colony, Proddatur town and Municipality. Kadapa District. Aadhar No.6593 3186 2049)
Undela Raja Gopal Reddy S/o.Obula Reddy, aged about:63 ears. Hindu. Business, Resident of bearing D.No.2/855-22, Y.S. Nagar, Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6297 4454 6294).
Katasani Madhava Reddy S/o. Pedda Subba Reddy, aged about 59 years, Hindu, Business, Resident of bearing D.No 4/944, Venateswarla peta Street. Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6086 1106 9678).
Palla Nagamaiah S/o. Nagabhusanam, aged about 66 years, Hindu, Business. Resident of bearing D.No.11/86, Lakshmi Nagar Colony, Mydukur Road, Proddatur town and Mandal, Kadapa District. (Aadhar No.4560 7028 4912).
...Plaintiffs
Vs
Gangireddy Mohesh Reddy and 7 others.
...Defendants
2. Gellella Sanjeeva Reddy S/o. Sanjeeva Reddy, aged about 35 Years Hindu, Business, resident of bearing D.No. 3/65, Hanumanagooty Village and post, Yerraguntla Mandal, Kadapa Dist.
...2వ ప్రతివాది

ఈ నెంబర్ దావాలోని వాదులు ప్లయింటు షెడ్యూలు దాఖలా 1 , 2 ఐటంలపై డిక్లరేషన్ ఆఫ్ టైటిల్ మరియు స్వాధీనం కోరి అలాగే 3వ షెడ్యూలు పై మాండిటరీ ఇంజక్షన్ కోరి మరియు 18-04-2018, 27-07-2016 మరియు 19-06-2020 null అండ్ void చేయవలయునని రాజశ్రీ కోర్టు నందు దాఖలు చేసియున్నారు. అయితే 2 వ ప్రతివాది అయిన నీవు 08 /12 /2023 వ తేదీన పగలు 10-30 గంటలకు పై కోర్టు యెదుట హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలెయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

C.SYAMA SUNDARA REDDY
V.NANDA KISHORE REDDY
Advocates,
PRODDATUR

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

I.A.No. 356/2021
O.S.No. 257 /2021

Dr. Yeddula Venkata Rama Muni Reddy S/o. Chinna Venkata Subba Reddy. aged about:80 years, Hindu, Doctor, Resident of bearing D. No 3/925. YMR Colony, Proddatur town and Municipality. Kadapa District. Aadhar No.6593 3186 2049)
Undela Raja Gopal Reddy S/o.Obula Reddy, aged about:63 ears. Hindu. Business, Resident of bearing D.No.2/855-22, Y.S. Nagar, Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6297 4454 6294).
Katasani Madhava Reddy S/o. Pedda Subba Reddy, aged about 59 years, Hindu, Business, Resident of bearing D.No 4/944, Venateswarla peta Street. Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6086 1106 9678).
Palla Nagamaiah S/o. Nagabhusanam, aged about 66 years, Hindu, Business. Resident of bearing D.No.11/86, Lakshmi Nagar Colony, Mydukur Road, Proddatur town and Mandal, Kadapa District. (Aadhar No.4560 7028 4912).
...Petitioners/Plaintiffs
Vs
Gangireddy Mohesh Reddy and 7 others.
...Respondents/Defendant
2. Gellella Sanjeeva Reddy S/o. Sanjeeva Reddy, aged about 35 Years Hindu, Business, resident of bearing D.No. 3/65, Hanumanagooty Village and post, Yerraguntla Mandal, Kadapa Dist.
...2వ రెస్పాండెంట్

ఈ నెంబర్ లోని పిటీషనర్లు/వాదులు రెస్పాండెంట్లు /ప్రతివాదులపై దావాదాఖలు చేస్తూ అలాగే పై నెంబర్ I.A నందు INJUNCTION కోరి ఎలాంటి కట్టడాలు కట్టకుండా ఉండులాగున దాఖలు చేసియున్నారు. అయితే 2 వ రెస్పాండెంట్/2వ ప్రతివాది అయిన నీవు పై కోర్టు యెదుట 08/12/2023వ తేదీన 10:30 గంటలకు హాజరయి ఆపేక్షణలు తెలుపుకోవలెయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

C.SYAMA SUNDARA REDDY
V.NANDA KISHORE REDDY
Advocates,
PRODDATUR

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

I.A.No. 356/2021
O.S.No. 257 /2021

Dr. Yeddula Venkata Rama Muni Reddy S/o. Chinna Venkata Subba Reddy. aged about:80 years, Hindu, Doctor, Resident of bearing D. No 3/925. YMR Colony, Proddatur town and Municipality. Kadapa District. Aadhar No.6593 3186 2049).
Undela Raja Gopal Reddy S/o.Obula Reddy, aged about:63 ears. Hindu. Business, Resident of bearing D.No.2/855-22, Y.S. Nagar, Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6297 4454 6294).
Katasani Madhava Reddy S/o. Pedda Subba Reddy, aged about 59 years, Hindu, Business, Resident of bearing D.No 4/944, Venateswarla peta Street. Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6086 1106 9678).
Palla Nagamaiah S/o. Nagabhusanam, aged about 66 years, Hindu, Business. Resident of bearing D.No.11/86, Lakshmi Nagar Colony, Mydukur Road, Proddatur town and Mandal, Kadapa District. (Aadhar No.4560 7028 4912).
...Petitioners/Plaintiffs
Vs
Gangireddy Mohesh Reddy and 7 others.
...Respondents/Defendant
5. Narala Siva Rami Reddy s/o. Rosi Reddy, aged about 47 years, Hindu, Business, resident of bearing D.No. 3/1121, Flot No. 407 Sai Ram Paradise Y.M.R. Colony Proddatur town and Mandal Kadapa Dist. ...5వ రెస్పాండెంట్

ఈ నెంబర్ లోని పిటీషనర్లు / వాదులు 5 రెస్పాండెంట్లు /ప్రతివాదులపై దావాదాఖలు చేస్తూ అలాగే పై నెంబర్ I.A. నందు INJUNCTION కోరి ఎలాంటి కట్టడాలు కట్టకుండా ఉండులాగున దాఖలు చేసియున్నారు. అయితే 5 వ రెస్పాండెంట్ /5 వ ప్రతివాది అయిన నీవు పై కోర్టు యెదుట 08/12/2023వ తేదీన 10:30 గంటలకు హాజరయి ఆపేక్షణలు తెలుపుకోవలెయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

C.SYAMA SUNDARA REDDY
V.NANDA KISHORE REDDY
Advocates,
PRODDATUR

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

I.A.No. 356/2021
O.S.No. 257 /2021

Dr. Yeddula Venkata Rama Muni Reddy S/o. Chinna Venkata Subba Reddy. aged about:80 years, Hindu, Doctor, Resident of bearing D. No 3/925. Y MR Colony, Proddatur town and Municipality. Kadapa District. Aadhar No.6593 3186 2049).
Undela Raja Gopal Reddy S/o.Obula Reddy, aged about:63 ears. Hindu. Business, Resident of bearing D.No.2/855-22, Y.S. Nagar, Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6297 4454 6294).
Katasani Madhava Reddy S/o. Pedda Subba Reddy, aged about 59 years, Hindu, Business, Resident of bearing D.No 4/944, Venateswarla peta Street. Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6086 1106 9678).
Palla Nagamaiah S/o. Nagabhusanam, aged about 66 years, Hindu, Business. Resident of bearing D.No.11/86, Lakshmi Nagar Colony, Mydukur Road, Proddatur town and Mandal, Kadapa District. (Aadhar No.4560 7028 4912).
...Petitioners/Plaintiffs
Vs
Gangireddy Mohesh Reddy and 7 others.
...Respondents/Defendant
3. Kalagotla Abdul Subhan S/o. Subbaiah, aged about 51 years Dudekula, Business, Resident of bearing D.No. 1/440-7B, Maruthi Nagar, Near R.T.C. Bustand, Kadapa City and Distrrict (Aadhar: 9679 7737 7888). ...3వ రెస్పాండెంట్

ఈ నెంబర్ లోని పిటీషనర్లు /వాదులు రెస్పాండెంట్ /ప్రతివాదులపై దావాదాఖలు చేస్తూ అలాగే పై నెంబర్ I.A. నందు INJUNCTION కోరి ఎలాంటి కట్టడాలు కట్టకుండా ఉండులాగున దాఖలు చేసియున్నారు.అయితే 3వ రెస్పాండెంట్ /3వ ప్రతివాది అయిన నీవు పై కోర్టు యెదుట 08/12/2023వ తేదీన 10:30 గంటలకు హాజరయి ఆపేక్షణలు తెలుపుకోవలెయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

C.SYAMA SUNDARA REDDY
V.NANDA KISHORE REDDY
Advocates,
PRODDATUR

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

O.S.No. 257 /2021

Dr. Yeddula Venkata Rama Muni Reddy S/o. Chinna Venkata Subba Reddy. aged about:80 years, Hindu, Doctor, Resident of bearing D. No 3/925. YMR Colony, Proddatur town and Municipality. Kadapa District. Aadhar No.6593 3186 2049).
Undela Raja Gopal Reddy S/o.Obula Reddy, aged about:63 ears. Hindu. Business, Resident of bearing D.No.2/855-22, Y.S. Nagar, Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6297 4454 6294).
Katasani Madhava Reddy S/o. Pedda Subba Reddy, aged about 59 years, Hindu, Business, Resident of bearing D.No 4/944, Venateswar lapeta Street. Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6086 1106 9678).
Palla Nagamaiah S/o. Nagabhusanam, aged about 66 years, Hindu, Business. Resident of bearing D.No.11/86, Lakshmi Nagar Colony, Mydukur Road, Proddatur town and Mandal, Kadapa District. (Aadhar No.4560 7028 4912).
...Plaintiffs
Vs
Gangireddy Mohesh Reddy and 7 others.
...Defendants
3. Kalagotla Abdul Subhan S/o. Subbaiah, aged about 51 years Dudekula, Business, Resident of bearing D.No. 1/440-7B, Maruthi Nagar, Near R.T.C.Bustand, Kadapa City and Distrrict (Aadhar: 9679 7737 7888). ...3వ ప్రతివాది

ఈ నెంబర్ దావాలోని వాదులు ప్లయింటు షెడ్యూలు దాఖలా 1, 2 ఐటంలపై డిక్లరేషన్ ఆఫ్ టైటిల్ మరియు స్వాధీనం కోరి అలాగే 3వ షెడ్యూలు పై మాండిటరీ ఇంజక్షన్ కోరి మరియు 18-04-2018, 27-07-2016 మరియు 19 -06 2020 null అండ్ void చేయవలెయునని రాజశ్రీ కోర్టు నందు దాఖలు చేసియున్నారు. అయితే 3వ ప్రతివాది అయిన నీవు 08 /12 /2023వ తేదీన పగలు 10-30 గంటలకు పై కోర్టు యెదుట హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలెయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

C.SYAMA SUNDARA REDDY
V.NANDA KISHORE REDDY
Advocates,
PRODDATUR